# రమ్యభారతి

సాహిత్య త్రైమాసపత్రిక

ఫిబ్రవరి– ఏప్రిల్ 2017 వెల.రూ.10/-



❊ సోమేపల్లి పురస్కార కథల ఫలితాలు

❊ ఇదే ఎ.పి.ప్రచురణల రిజిస్ట్రారు వారి కార్యాలయం..!

కవిత



## ❊ దారి మళ్ళుతున్న జ్ఞాపకాలు ❊

దారిమళ్ళుతున్న జ్ఞాపకాలు
ఉదయభానునికి
ఆహ్వానం పలికటానికా అన్నట్టు పూసాయి
కొమ్మకొమ్మకూ పున్నాగపూలు
ఆపాటి ఆనందానికి నేను తగనా?
అని పుడమితల్లి ప్రశ్నించింది కాబోలు!
రాలిన పూలను అక్కున చేర్చుకొని
నేలంతా తెల్లని వెలుగును ఆరబోసుకుంది
వేసవి వేడి పుట్టిస్తున్నా
తమకేమీ పట్టనట్లుగా
రాలిన ఆకుల స్థానాన్ని
భర్తీ చేయనెంచినట్లున్నాయి
ఎర్రని గుల్‌మొహర్ పూలు
మిట్టమధ్యాహ్నం వీచే వడగాలులు
తమకి చల్లదనాన్నిస్తాయనుకున్నాయేమో!
తెల్లని ఆ గన్నేరుపూలు
కదలకుండా మెదలకుండా
చెట్లనే కాపుకాస్తున్నాయి
కునుకు తీయబోతున్న సంధ్యకు
నిద్రాభంగం వాటిల్లేలా జాజిమల్లెలు
ఒకరితో మరొకరు పోటీపడి
తమనంటుకొనివున్న పరిమళాలను
మూకుమ్మడిగా వెదజల్లసాగాయి
రాత్రికి తన రాక తప్పనిసరి కావటంతో
సూర్యుడిని మూసేసిన
ఆకాశానికి కృతజ్ఞతలందిస్తూ
అరుదెంచాడు నెలరాజు
మీకూ మేమే విందుకావిస్తామంటూ
చెట్లనిండా నిశ్శబ్దంగా నిలబడ్డాయి
రకరకాల పూలు!
మునుపటి వైభవాన్ని కనులారా కాంచలేక
కదలిపోతున్న జన జీవనస్రవంతిలో
దారిమళ్ళుతున్న జ్ఞాపకాలను
ముందుకు తేవటానికి
మళ్ళీ పురుడు పోసుకున్నది వసంతం

– పొత్తూరి సుబ్బారావు
సెల్:9490751681

**వార్త: మార్చి 19న విజయవాడలో 'జనసాహితి' 40 వ వార్షికోత్సవం, 'ప్రజాసాహితి' 400వ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ సభ జరిగింది.**

# రమ్యభారతి
సాహిత్య త్రైమాస పత్రిక

సంపాదకుడు :
**చలపాక ప్రకాష్**

గౌరవ సంపాదకులు :
**సోమేపల్లి వెంకట సుబ్బయ్య**

గౌరవ సలహాదారులు:
**వేముల హజరత్తయ్యగుప్త**

| సంవత్సర చందా : రూ.**40/-** | జీవిత చందా. రూ. 1000/- |
|---|---|

సంపుటి: 14 సంచిక: 1
ఫిబ్రవరి - ఏప్రిల్ 2017



రచనలు పంపవలసిన చిరునామా :
సంపాదకుడు, 'రమ్యభారతి' సాహిత్య త్రైమాసపత్రిక,
పి.బి.నెం.5, 11-57/1-32 రెండవ అంతస్తు, జె.ఆర్. కాంప్లెక్స్, రజక వీధి,
విజయవాడ-520 001. ఫోన్ : 92474 75975
Email: ramyabharati_quarterly@yahoo.co.in


## విషయసూచిక...


మీతో ఓ నిముషం ........................................4
సోమేపల్లి పురస్కారాల కథల పోటీ ఫలితాలు ........................................5
సోమేపల్లి పురస్కారాల ప్రదానోత్సవ సభా వివరాలు ........................................6
జ్ఞాపకంగా ..............................(స్మృతి కవిత).... అరసవిల్లి కృష్ణ ..........................11
సమీక్ష ..............................(శీర్షిక)..............................13
కొత్త ఆవిష్కరణలు .............................. (శీర్షిక) ..............................17
అక్షరా'శ్వాస'నం..............................(కవిత) ...వి.ఎస్.ఆర్.ఎస్.సోమయాజులు..........18
మనుష్య ఋణం(ప్రథమ స్థాయి పురస్కార కథ).................... సింహప్రసాద్ ..................19
అభిరుచి .............................. (శీర్షిక) ..............................24
కవితలు ........................................25
సభలు-సమావేశాలు ........................................26
నేను సైతం .............................. (శీర్షిక) ..............................27
సభలు- సమావేశాలు ........................................28
ఏ.పి.ప్రచురణల రిజిస్ట్రారు వారి కార్యాలయ వివరాలు (ప్రత్యేకం)..............................29
నానీలు ........................................30
లేఖాభారతి ........................................31
రఘుపతి రాఘవ రాజారాం (ద్వితీయ స్థాయి పురస్కార కథ).......... తటవర్తి నాగేశ్వరి ..........32
మానవ ప్రపంచం చుట్టూ .........(కవిత)....... షారొన్ బేగం ..............................36
నాలుగు ఉత్తరాలు- ఒక సమాధానం (తృతీయ స్థాయి కథ)...రంగనాథ రామచంద్రరావు ..37


ముఖచిత్రం:
**తెలుగు కవిత్వాన్ని భువికి తెచ్చిన "శ్రీశ్రీ"** (ఏప్రిల్ 30 శ్రీశ్రీ జన్మదినం)

మీతో ఓ నిముషం...

# ఉగాది కవిసమ్మేళనాలతో పులకించిన తెలుగునేల

**ఈ** హేమళంబి ఉగాది తెలుగు సంవత్సరాది తెలుగు నేలంతా కవిసమ్మేళనాలతో మారుమ్రోగింది. రెండు తెలుగు రాష్ట్రాలలో పోటీపడి మరీ అంతర్జాతీయ కవితా దినోత్సవం, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, ఉగాది కవిసమ్మేళనం, ఉగాది పురస్కారాలు, కళారత్నా అవార్డులు ఇలా కవుల్ని, రచయితల్ని ఆనందాలతో ముంచెత్తించింది. ఇక ఇతర సాహిత్య సంస్థలు షరా మామూలే. కవిసమ్మేళనాలు, ఉగాది పురస్కారాలతో తెలుగు పేపర్లన్నీ, వాట్సాప్, ఫేస్‌బుక్ సోషల్ మీడియా మాధ్యమాలన్నీ పురస్కార వార్తలతో హోరెత్తించింది. ఇది సంతోషించతగ్గ పరిణామమే. కానీ, ప్రభుత్వ పరంగా జరిగిన ఎంపికలలో సరైన ప్రణాళికబద్ధత లేకుండా చెయ్యడం విమర్శలకు తావిచ్చింది. ఇటువంటి చిన్నతప్పుల్ని సవరించుకుంటే, భవిష్యత్తులో కూడా ఇదే ఉత్సాహాన్ని కవులకు, రచయితలకు కలగచేస్తే ప్రజల్ని మరింత ఉత్సాహంతో చైతన్యపరిచే దిశలో మరిన్ని కొత్త కలాలు తయారవుతాయనటంలో సందేహంలేదు.

ఈ సంచికతో 'రమ్యభారతి' 14వ సంవత్సరంలోకి అడుగెడుతోంది. దీనికి కారకులైన మీ అందరికీ మరొకసారి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాము.

**– చలపాక ప్రకాష్, సంపాదకుడు**

## మే 13, 14 తేదీల్లో 'ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం' ఆవిర్భావం సాహిత్య సభలు-కవి సమ్మేళనాలు

ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల కవులు, రచయితలను అనుసంధానం చేస్తూ, సాహిత్య పరంగా వారి అభివృద్ధికి సంఘం పరిధిలో కృషి చేయాలనే సంకల్పంతో రూపుదిద్దుకున్న 'ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం' - ఆవిర్భావ సభ-వేడుకలు 2017 మే 13, 14 తేదీల్లో విజయవాడలో జరుగనున్నాయి. ఈ కార్యక్రమాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రులు, 13 జిల్లాలకు చెందిన ప్రఖ్యాత కవులు, రచయితలు పాల్గొని సందేశాలిస్తారు. రచయితల సంఘం 13 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొంటారు. కొత్త పుస్తకాలు ఆవిష్కరణలు వుంటాయి. ఈ సందర్భంగా ప్రత్యేక శతాధిక కవి సమ్మేళనం జరుగనుంది. ఈ కవి సమ్మేళనంలో పాల్గొనే కవులకు అల్పాహార, భోజన ఏర్పాట్లు కల్పించబడును. జ్ఞాపిక, దుశ్శాలువా, ప్రశంసా పత్రంతో కవులకు సత్కారం వుంటుంది. ఆసక్తి గల కవులు ఏప్రిల్ 20వ తేదీలోగా ఫోన్ ద్వారా గానీ, పోస్టు కార్డు ద్వారా గానీ పేర్లు నమోదు చేసుకోవాలి. ఫోన్ ద్వారా అయితే 92474 75975, 92464 15150 నెంబర్లలో నమోదు చేసుకోవచ్చు. పోస్టు ద్వారా పేర్లు నమోదు చేసుకునేవారు ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, పోస్ట్‌బాక్స్ నెం.5, 11-57/1-32, సెకండ్‌ఫ్లోర్, జె.ఆర్.కాంప్లెక్స్, రజకవీధి, విజయవాడ-1 చిరునామాకు కార్డు రాయవచ్చు.

**వార్త: ఏప్రిల్ 16న చెన్నైలో 'జనని' సంస్థ ఆధ్వర్యంలో బొందల నాగేశ్వరరావు కథా సంపుటి 'విశ్రాంతి కావాలి' ఆవిష్కరణ సభ జరిగింది.**

# 9వ 'సోమేపల్లి' జాతీయస్థాయి చిన్నకథల పోటీ ఫలితాలు

సోమేపల్లి హనుమంతరావుగారి స్మృత్యర్థం ఇటీవల రమ్యభారతి సాహిత్య త్రైమాసపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి చిన్న కథల పోటీలకు దేశం నలుమూలల రచయితలనుండి విశేష స్పందన వచ్చింది. ఈ పోటీలకు మొత్తం 126 కథలు పరిశీలనకు వచ్చాయి. వాటిలో- **హైదరాబాద్‌కు చెందిన సింహప్రసాద్ రచన 'మనుష్యరుణం' కథకు ప్రథమస్థాయి సోమేపల్లి పురస్కారం లభించింది.**

**అలాగే తటవర్తి నాగేశ్వరి (కొవ్వూరు) రాసిన 'రఘుపతి రాఘవ రాజారాం'కు ద్వితీయస్థాయి,**

**రంగనాథ రామచంద్రరావు (హైదరాబాద్) రాసిన 'నాలుగు ఉత్తరాలు- ఒక సమాధానం'కు తృతీయస్థాయి సోమేపల్లి పురస్కారాలు లభించాయి.**

ప్రోత్సాహక కథలుగా-

**1) ఎమ్.ఎస్.శాయిబాబు (గుంటూరు) రాసిన 'పండుగ జరుపుకుందాం',**

**2) వియోగి (కర్నూలు) రాసిన 'తాపత్రయం',**

**3) మంత్రవాది మహేశ్వర్ (హైదరాబాద్) రాసిన 'మాటకందని మౌనం' కథలు** ఎన్నికైనాయి.

ఈ పోటీలకు ప్రముఖ రచయిత కాటూరి రవీంద్ర త్రివిక్రమ్ న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఈ పోటీలు విజయవంతం అవ్వడానికి సహకరించిన ప్రతిఒక్కరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. బహుమతి పొందిన కథలను రమ్యభారతిలో ఈ సంచిక నుంచి వరుసగా ప్రచురిస్తున్నాము. **– సంపాదకులు**

వార్త: జనవరి 22న బొంబాయిలో 'ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా' వారి 'ఆంధ్ర మహాసభ జీవన సాఫల్య పురస్కారం ప్రముఖ కవి, కథకులు డా॥ రామాచంద్రమౌళికి ప్రదానం చేసారు.

# 'జాతీయస్థాయి'లో జరిగిన 9వ 'సోమేపల్లి' చిన్న కథల పోటీ పురస్కార ప్రదానోత్సవ సభ



'సోమేపల్లి పురస్కార కథలు-2'ను ఆవిష్కరిస్తున్న పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు. చిత్రంలో సాహితీవేత్తలు బీరం సుందరరావు, కాటూరి రవీంద్రత్రివిక్రమ్, బి.హనుమారెడ్డి, పొన్నూరు వెంకటశ్రీనివాసులు, సోమేపల్లి వెంకటసుబ్బయ్య, జెన్నీ, సోమేపల్లి వెంకటేశ్వర్లు, చలపాక ప్రకాష్ ఉన్నారు.

మార్చి 12 ఉదయం సమయం 10.30 అవుతుంది. అది ప్రకాశం జిల్లా మార్టూరు నగరం. ఆ వీధి ప్రారంభ ద్వారం మొదలుకొని మధ్యమధ్యలో అతిథులను, ఆహ్వానితులను, విజేతలను ఆహ్వానిస్తూ పెద్ద పెద్ద కటౌట్లు, స్వాగత బ్యానర్లు దర్శనమిస్తుంటే ..ఒక వ్యాను, రెండు కార్లలో వెక్టా స్కూల్ ప్రాంగణం ముందు దిగారు సోమేపల్లి సాహితీపురస్కార విజేతలు, అతిథులు. సభ ప్రాంగణం ముఖ ద్వారం దగ్గర చిన్నపిల్లలు, స్కూల్ విద్యార్థులు, టీచర్లు ట్రేలతో మంచినీళ్ళు తీసుకువచ్చి అక్కడకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ ఎంతో ఆప్యాయతతో పలకరించి ఇవ్వటం ప్రతి ఒక్కర్నీ ముచ్చటగొలిపింది. . మరికొందరు రెండు దోసిళ్ళతో పుష్పాలు తీసుకొని వచ్చిన అతిథులకు, విజేతల కాళ్ళముందువేసి సభప్రాంగణంలోకి స్వాగతం పలుకుతూ తొడ్కొని పోతుంటే, వారి ఆతిధ్యానికి ఒళ్ళు పులకరించిన దేహాలతో సభాస్థలిలోకి వెళ్తున్నవారికి అక్కడ చేసిన ఏర్పాట్లు చూసి ఒక పెళ్ళి తంతు జరుగుతున్నదా అనే భ్రాంతిని కలగజేసింది... నిజంగా చెప్పాలంటే అక్కడి ఏర్పాట్లు 'జాతీయస్థాయి'ని తలపించేట్లుగా ఉన్నది. ఓపెన్ ప్లేస్‌లో పెద్ద పందిరిని రంగురంగు గుడ్డల ఆకృతితో అలంకరించారు. వేదిక ముందు సాంప్రదాయబద్ధంగా వెండి విఘ్నరాజును ప్రతిష్టించి,

**వార్త: విజయవాడలో మార్చి 26న సిద్ధార్థ కళాపీఠం ఆధ్వర్యంలో డా॥ శోభారాజుగారిచే ఉగాది పర్వ ఉషోదయ వేళ భక్తి భరిత సంగీత కార్యక్రమం జరిగింది.**

సభా ప్రాంగణం







సభకు హాజరైన ప్రేక్షకులు

---

పక్కన జ్యోతి ప్రజ్వలనం కోసం సిద్ధపడ్డ పొడువాటి దీపపు దీపికను అందంగా అలంకిరించి కళ్ళకు అద్భుతమై దర్శనమిస్తున్నట్లుంది.

కొంతసేపటికి చిన్నారుల స్వాగత గీతి, విఘ్నేశ్వరుడిపై అద్భుత నృత్యవిన్యాసాలతో సభ ప్రారంభమైనది. సోమేపల్లి పురస్కారలపై ఓ ప్రత్యేక స్వాగత గీతం రచించి, ఆలపించి, ప్రదర్శించడం నిజంగా అక్కడికి వచ్చిన ప్రతివారూ ఆ ఏర్పాటుచేసిన నిర్వాహకుల ప్రత్యేకతను అభినందించారు.

అనంతరం ప్రకాశంజిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి పొన్నూరు వేంటకశ్రీనివాసులు అధ్యక్షతన, అతిధులచే జ్యోతిప్రజ్వలనతో సభ ప్రారంభమైంది. ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు బి.హనుమారెడ్డి మాట్లాడుతూ- 'తెలుగు భాష మధురమైనదని, ఆంగ్లభాష పోటీలో తెలుగు మరుగున పడుతుందని ఆవేదన చెందారు. భవిష్యత్తు తరాలకు అందించడానికి, భాష బ్రతికించుకోడానికి ఇటువంటి పోటీలు నిర్వహించడం ఎంతైన అవసరమన్నారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించిన ప్రముఖ కథా రచయిత కాటూరి రవీంద్రత్రివిక్రమ్ మాట్లాడుతూ ఈ పోటీలకు వచ్చిన కథలపై వివరణాత్మకంగా సభకు వివరించారు. ఇంకా ఈ పోటీల నిర్వహకులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య, 'వెక్టా' ప్రిన్సిపల్ సోమేపల్లి వెంకటేశ్వర్లు, గత పురస్కార కథలలో విజేత అయిన సినీ హాస్య నటుడు జెన్నీ

**వార్త: మార్చి 26న కృష్ణాజిల్లా ఉయ్యూరులో 'సరసభారతి' ఆధ్వర్యంలో శ్రీ హేవళంబి నామ సంవత్సర ఉగాది వేడుకలు, కవిసమ్మేళనం ఘనంగా జరిగాయి.**

కూడా ఈ సభలో వేదికను అలంకరించారు. తొలుత ఈ సభలో సోమేపల్లి వెంకటసుబ్బయ్య ఈ పోటీలు నిర్వహించడానికి గల కారణాలను సభకు వివరించారు.

అనంతరం సోమేపల్లి పురస్కార విజేతలైన హైదరాబాద్‌కు చెందిన సింహప్రసాద్‌కు ప్రథమస్థాయి సోమేపల్లి పురస్కారం, తటవర్తి నాగేశ్వరి (కొవ్వూరు)కు ద్వితీయస్థాయి, రంగనాథ రామచంద్రరావు (హైదరాబాద్)కు తృతీయస్థాయి, ప్రోత్సాహక కథలుగా ఎమ్.ఎస్.శాయిబాబు (గుంటూరు), వియోగి (కర్నూలు)లుకు జ్ఞాపిక, పూలదండ, ప్రశంసాపత్రం, శాలువా, బంగారువన్నెగల పెన్నులతో నిర్వహకులు ఘనంగా సత్కరించారు. (మరో ప్రత్యేక పురస్కార గ్రహీత మంత్రవాది మహేశ్వర్ (హైదరాబాద్) సభకు రాలేకపోయారు.)

ఆ తరువాత కొద్ది సేపటికి ముఖ్య అతిథి అయిన పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, సాహితీవిమర్శకులు బీరం సుందరరావు సభావేదికపైకి రావడం, గత నాలుగేళ్ళుగా సోమేపల్లి పురస్కారాలు పొందిన కథలతో కూడిన 'సోమేపల్లి పురస్కార కథలు-2'ను ఆవిష్కరించటం చాలా ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిపోయింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ- "గతంలో మల్లే నానమ్మ, అమ్మమ్మలు కథలు చేప్పే రీతి పోయిందని, ఆధునిక పరిజ్ఞానంతో రాణిస్తున్నా పుస్తక పఠనం తగ్గిపోతుందన్నారు. ఇటువంటి సభలు, పుస్తకాలు ప్రచురించడం, అదీ ఇటువంటి పిల్లలమధ్య జరగటం వల్ల పిల్లల్లో ప్రాథమిక స్థాయినుంచే సాహిత్యాభిలాష పెంపొందింప బడుతుందన్నారు.



'సోమేపల్లి ప్రథమస్థాయి పురస్కారం'ను స్వీకరిస్తున్న ప్రసిద్ధ కథారచయిత సింహప్రసాద్

స్వీకారం: 'వామన కవనం' (మిని కవితా సంపుటి) రచన: గుడిమెట్ల గోపాలకృష్ణ, పుటలు: **24;** వెల.పేర్కొనలేదు; ప్రతులకు: గుడిమెట్ల గోపాలకృష్ణ, **15-7-1/6,** దేవస్థానం వీధి, అరసవిల్లి పోస్ట్



'సోమేపల్లి ద్వితీయస్థాయి పురస్కారం'ను స్వీకరిస్తున్న రచయిత్రి తటవర్తి నాగేశ్వరి

తద్వారా భాషాభివృద్ధి జరుగుతుందని, ఇటువంటి కార్యక్రమాన్ని తలపెట్టిన నిర్వహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. అనంతరం సాహితీవేత్త బీరంసుందరరావు పుస్తకాన్ని విశ్లేషిస్తూ- "చాలా కథలు సినిమా ట్రిక్‌గా ఉన్నాయని, కేవలం పోటీలకోసమే కథలు రాయడం కాకుండా మనదైన సమాజరీతిలో మరింత మంచి కథలు రావలసిన అవసరం ఉంద"న్నారు.

'సోమేపల్లి తృతీయస్థాయి పురస్కారం'ను స్వీకరిస్తున్న ప్రసిద్ధ రచయిత రంగనాథ రామచంద్రరావు



స్వీకారం: 'చెరకు గడల కొరడాలు' రచన: లయన్ గడల శివప్రసాద్, పుటలు:72, వెల: రూ.40/-;
ప్రతులకు: లయన్ శివప్రసాద్ గడల, సెల్ నెం.9494229437

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ramyabharati+February+to+April+2017**

* * *